సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 18 మార్చి 2024 : పేజీలు 8

# కలుపు మొక్కలను వేరేస్తున్నా




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు గడిచిన సందర్భంగా తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బషీర్బాగ్ లోని దేశోద్ధారక భవనంలో 100 డేస్ ఇన్ ఆఫీస్ పేరిట ... మీట్ ది మీడియా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు విరహత్ అలీ స్వాగత ఉపన్యాసం చేయగా, సభ సంధానకర్తగా ప్రెస్ అకాడమీ చైర్మన్, ఐయుజె అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించి మీట్ ద మీడియా కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించారు. ఈ సందర్భంగా మొదటి పేజ్ కరోనాలో టీవీ9 రిపోర్టర్ చనిపోవడంతో టి యు డబ్ల్యు జే భవనంలో ఆనాడు కెసిఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ కార్యక్రమానికి కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి సైతం సంఘీభావం తెలపడంతో.. ఆనాటి స్మృతి చిత్రపటాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుకరించారు. అనంతరం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో

## నారాయణగూడలో వైన్ షాపులపై పర్యవేక్షణ కరువు

- నిద్రమత్తులో ఉన్న ఎక్సైజ్ అధికారులు
- రోడ్లపైనే మద్యం సేవిస్తున్న మందుబాబులు
- వైన్ షాపుల వద్ద ఎక్సైజ్ అధికారుల పికెటింగ్ జరపాలి
- మహిళలు, విద్యార్థులు విజ్ఞప్తి





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నారాయణగూడ లో ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మందుబాబులు రోడ్ల పైనే చెలరేగిపోతున్నారు. ఎక్సైజ్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉన్న శ్రీ బాలాజీ వైన్స్.. యదేచ్ఛగా నిబంధనలను అతిక్రమిస్తూ వ్యాపారాన్ని జోరుగా నిర్వహిస్తుంది. తెలుగు అకాడమీ రోడ్ లో ఉన్న ఈ వైన్ షాప్ పరిధిలో ఆర్ .సి. రెడ్డి కోచింగ్ సెంటర్, ప్రైవేటు హాస్పిటల్ ,ఫార్మసీ స్టోర్స్, లేడీస్ హాస్టల్లు ఉన్నాయి. అయినా పోలీసుల పర్యవేక్షణ లేకపోవ డంతో రోడ్డుపైనే మందుబాబులు సిట్టింగ్ వేసి తాగి తందనాలు ఆడుతున్నారు. మద్యం మత్తులో మిగతా 2లో

## మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్‌లో అవినీతి బాస్

- అక్రమ నిర్మాణదారులకు అండగా శ్రీనివాస్ సలహాలు
- కోర్టు ఆర్డర్లపై... కౌంటర్ వేయడం సార్‌కు అసలే తెలియదు
- మామూలు అందని కోర్టు ఆర్డర్లపై ప్రత్యేక శ్రద్ధతో కౌంటర్లు
- సార్‌కు నచ్చకపోతే ఆ కోర్ట్ ఆర్డర్ కాన్సిలే
- సార్‌కు మామూలు అప్పజెప్పితే యదేఛ్ఛగా అక్రమ నిర్మాణం
- టౌన్ ప్లానింగ్‌లో కిందిస్థాయి సిబ్బందిపై భారీ వేధింపులు
- డిప్యూటీ సిటీ ప్లానర్‌తో ఇబ్బందులకు గురి అవుతున్నామంటూ సిబ్బంది మనోవేదన






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ లో అవినీతి బాస్ డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాస్ లీలలు అంత ఇంత కాద యామాటల్లో వర్ణించ లేమ య.అక్షరాలతో రాయలేని దయ.వివరాల్లోకి వెళ్తే మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ సిటీ ప్లానర్ గా శ్రీనివాస్ యాదవ్ బాధ్యతలు మిగతా 2లో

## 'హిందుత్వం' అంటే అన్ని వర్గాలను కలిపే వారధి

### బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి

హైదరాబాద్, మేజర్ న్యూస్ : 'హిందుత్వం' అనేది ఒక మతం కాదని,దేశంలోని అన్ని వర్గాలను కలిపే ఒక వారధి అని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి స్పష్టం చేశారు.గచ్చిబౌలిలోని విస్పర్ వ్యాలీలో ఆదివారం అల్పాహార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందుత్వం కోసం ఒక్కొక్కరు ఒక్కొక్కటి చెప్తారని, అవేమీ సరైనవి కావని, ఆర్ఎస్ఎస్,వీహెచ్పీ చెప్పేవే సరైనవన్నారు. రామ మందిర నిర్మాణం కోట్లాది మంది భారతీయుల కల అన్నారు. ఆ కలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీసాకారం చేశారన్నారు. ఈ మందిర నిర్మాణానికి దేశంలోని మిగతా 2లో



సూర్య

సోమవారం
18 మార్చి 2024

# కలుపు మొక్కలను వేరేస్తున్నా

**మొదటి పేజీ తరువాయి :**100 రోజుల పాలనలో కాంగ్రెస్ చేపట్టిన ప్రజాపాలనను మీడియా ప్రతినిధులతో పంచుకున్నారు... 1947 సెప్టెంబర్ 17 కు ఎంత ప్రాముఖ్యత ఉందో 2023 డిసెంబర్ 3 కు అంతే ప్రాధాన్యత ఉందన్నారు. తెలంగాణ ప్రజలు నడిపిన సాయుధ పోరాటంలో ఏడు తరాల నిజాం తలవంచగా, తెలంగాణ ప్రజలను దశాబ్ద కాలంగా కట్టు బానిసలుగా మార్చి తన రాజరికపాలను సుస్థిరం చేసుకుందామనుకున్న కెసిఆర్ కుటుంబ పాలలను కూడా ప్రజలు కూకటి వేళ్లతో డిసెంబర్ 3న కూల దోషారని అన్నారు. అందుకే ఈ రెండు తేదీలకు చరిత్ర పుటల్లో చాలా ప్రాధాన్యత ఉందని అన్నారు. కెసిఆర్ తన పాలనతో తెలంగాణ రాష్ట్రంపై స్థూలంగా తొమ్మిది లక్షల కోట్ల రూపాయల అప్పుల భారాన్ని మోపాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు చెల్లించాల్సిన అప్పు సంవత్సరానికి రూ.6000 కోట్లు ఉంటే, తాము అధికారంలోకి వచ్చిన నాడు లెక్కలు తీస్తే రూ.64 వేల కోట్ల గా ఉందని వెల్లడించారు అంటే ఈ పది సంవత్సరాల్లో 600% అప్పులు కట్టే పరిస్థితిని కేసిఆర్ కల్పించాడని తెలిపారు ఏడాదికి రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో సుమారు 70 వేల కోట్లు అప్పులకు చెల్లించాలి. ప్రతినెలా దాదాపు 60 వేల కోట్ల జీతభత్యాలు, పెన్షన్లకు పోను మరో రూ.60 వేల కోట్లు ప్రభుత్వ నిర్వహణకు కావాలి ..అంటే మొత్తం లక్ష ఇరవై వేల కోట్లు రాష్ట్రానికి కావాలి. ప్రతి నెల రూ.11 వేల కోట్లు రాష్ట్ర నిర్వహణకు అవసరం. కెసిఆర్ పాలనలో రాష్ట్రం అప్పులు కుప్పగా మారింది అనడానికి ఈ గణాంకాలు నిదర్శనం అన్నారు. ఉద్యమంలో రాష్ట్రాన్ని టిజీగా ప్రజలంతా భావిస్తే, కెసిఆర్ అధికారంలోకి వచ్చినాక తన పార్టీకి నకలుగా టీఎస్ అని మార్చాడన్నారు. తెలంగాణ తల్లి అంటే తన కుటుంబ సభ్యులు గానే ఉండాలని భావించాడు ,ఉద్యమంలో తెలంగాణ ప్రజలు పాడుకున్న జయ జయహే తెలంగాణను రాష్ట్ర ఆవిర్భావం తర్వాత నిషేధానికి గురైంది. కవులు, కళాకారులు కేసీఆర్ గడీలో బంధీని చేసి, తాను నయా జమీందారునట్టు రాజశేఖర్ పోకడలతోనే అధికారిక చిహ్నాన్ని ఏర్పాటు చేశాడని వెల్లడించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తి, ప్రజల త్యాగాలను ఎక్కడ పొందుపరచలే.. కవులు ,కళాకారులను తనకు భుజకీర్తులను పెట్టేందుకు మాత్రమే వాడుకుండు. సంస్కృతిపై జరుగుతున్న దాడులు, ప్రజా ఆకాంక్షలను గుర్తుపెట్టుకుని తమ ప్రభుత్వం కేంద్రం అనుమతితో టీజీగా మార్చాం. జయ జయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా అమలు చేశాం .పరిపాలనకు సంబంధించి నిషేధిత ప్రాంతాలుగా ఉన్న ప్రగతి భవన్, సచివాలయాన్ని స్వేచ్ఛాయుత ప్రదేశాలుగా మార్చి ప్రజలకు ద్వారాలు తెరిచామన్నారు. ముళ్లకంచెలను బద్దలు కొట్టి శ్రీలంకలో రాజ పక్సే కూల్చినట్టుగా, కేసీఆర్ ను ప్రజలు కూల్చారని గుర్తు చేశారు. మంత్రులు, ముఖ్యమంత్రుల ను జవాబుదారులుగా పెట్టి ,తాము పాలకులం కాదు సేవకులమని ప్రజలకు తెలిపామన్నారు. పాలనను వికేంద్రీకరించి 10 సంవత్సరాలుగా పేరుకుపోయిన వేలాది ఫైళ్లను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. పారదర్శకమైన పాలన చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నాటుకుపోయిన కలువు మొక్కలను ఒక్కొక్కటిగా ప్రకటించి వేస్తున్నామన అన్నారు. సంక్షేమంలో 2004 నుంచి 2014 వరకు ఉన్న కాంగ్రెస్ పాలనలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్ణయాలను కొనసాగిస్తూనే.. ఉచిత కరెంటు, రాజీవ్ ఆరోగ్యశ్రీ ,ఫీజు రియంబర్స్మెంట్ ,ముస్లిం మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లను కొనసాగిస్తూ.. తాము తెచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా అందజేస్తున్నాం. ప్రస్తుతానికి 26 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకున్నారు .రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల ఉచిత కార్పొరేట్ వైద్యాన్ని అందజేస్తున్నాం. దీపం పథకం ద్వారా గ్యాస్, సిలిండర్లు మాత్రమే ఆనాడు అందజేసిన తాము, ప్రస్తుతం రూ. 500 రూపాయలకే సిలిండర్లు వస్తున్నామన్నారు. దీనిని ఇప్పటికే ఎనిమిది లక్షల కుటుంబాల వారు అందుకున్నారు. ఉచిత కరెంటు వ్యవసాయానికి మాత్రమే కాకుండా 200 యూనిట్ల ఉచితాన్ని ఇప్పటికే 38 లక్షల కుటుంబాలు వినియోగించుకున్నాయి. తాను రోజుకు 18 గంటలు కష్టపడుతూ... ప్రజా సేవకుడిగా ఉండేందుకు శాయశక్తుల పని చేస్తున్నానని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం 17 లక్షల ఇందిరమ్మ ఇల్లు ఇస్తే, కెసిఆర్ 10 ఏళ్ళు అయినా ఒక్క పేదవానికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని తెలిపారు. తాము రూ. 22500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇండ్లను నిర్మించేందుకు పూనుకున్నామని వెల్లడించారు. దావోస్ పర్యటనలో 44 వేల కోట్ల పెట్టుబడులతో పాటు మెట్రో పొడిగింపు, మూసీ నదిని 55 కిలోమీటర్లు అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు, ఐటీ ,ఫార్మా ,ఎలక్ట్రిక్ కార్ల నిర్వహణలో ఒక విధాన నిర్ణయంతో ముందుకు పోతున్నామని అన్నారు వైబ్రేట్ తెలంగాణ 2015 పేరుతో ఓ ఆర్ ఆర్ లోపల ఉన్న మొత్తం హైదరాబాదును జిహెచ్ఎంసి పరిధిలోకి తేవాలని, ఓ ఆర్ ఆర్ నుంచి త్రిబుల్ ఆర్ వరకు ఉన్న తెలంగాణను హెచ్ఎండిఏ పరిధిలోకి తేవాలని, త్రిబుల్ ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దు వరకు ఉన్న ప్రాంతాన్ని రూరల్ తెలంగాణగా అభివృద్ధి చేయాలని ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. ఆర్గానిక్ ఫుడ్, మిల్క్ ,వెజిటేబుల్స్ లను ప్రపంచానికి ఎగుమతి చేసేలా డ్రైపోర్ట్ తెచ్చి చైనా ,జపాన్, జర్మనీలో జరిగే అభివృద్ధిని తెలంగాణలో చూపిస్తామని పేర్కొన్నారు. ప్రజల ఆలోచనలకు వ్యతిరేకంగా నిర్ణయాలు చేస్తే చరిత్రలో కలిసిపోవడం ఖాయమని తెలిపారు. పీఎం, గవర్నర్ తో సామరస్య పూర్వకంగా రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తూ రాష్ట్రానికి అందాల్సిన నిధులను సాధిస్తామని తెలిపారు. అలా కాకుండా మొండిగా వ్యవహరిస్తే ఏడు తరాల నిజాంకు ఎటువంటి పరిస్థితి దాపురించిందో, 10 సంవత్సరాలలో కెసిఆర్ ప్రభుత్వానికి అదే దాపురించిందని అన్నారు. కారు షెడ్డు కు పోయి తాను ఇంటికి వెళ్లిపోయాడని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వైబ్రేట్ తెలంగాణ అంటే ఏమిటో చూపిస్తామని ప్రపంచ దేశాల ప్రతినిధులు తెలంగాణను సందర్శించేలా మారుస్తామని తమ వందరోజుల ప్రోగ్రెస్ రిపోర్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం పలువురు మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి కార్యక్రమాన్ని ముగించారు.

# మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్‌లో అవినీతి బాస్

**మొదటి పేజీ తరువాయి :** స్వీక రించినప్పటి నుండి టౌన్ ప్లానింగ్ వ్యవస్థ అగమ్య కోచరంగా మారి ందని మున్సిపల్ సిబ్బంది గుసగుస లాడుకోవడం చర్చనీ యాం శంగా మారింది. సిబ్బందిపై చిరుబుర్రులు ఆడుతూ అధిక మొత్తంలో మామూలు కావాలని వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ★కారు సర్వీసింగ్ చేయాలన్న సిబ్బంది మామూలు ఇయాల్సిందే ప్రతిరోజు కార్యాలయానికి వచ్చే వాహనానికి సర్వీసింగ్ చేయించాలన్న టౌన్ ప్లానింగ్ సిబ్బందే ఆ నగదు సమకూర్చాలని... సమకూర్చి ఇచ్చిన సంఘటనలు కూడా చాలా ఉన్నాయని కిందిస్థాయి సిబ్బంది పలుమార్లు గుసగుసలాడుకున్నారు. అంతేకాకుండా కార్యాలయంలో, ఇంట్లో ఎలాంటి ఫర్నిచర్ కావాలన్నా (కార్యాలయంలో తాను కూర్చునే కుర్చీ తో సహా) సిబ్బంది వసూలు చేసిన డబ్బుతోటే అందించిన సంఘటనలను కూడా గుర్తుచేసుకున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి అని పలుమార్లు స్థానికుల నుండి, అక్రమ నిర్మాణదారుల నుండి ఆరోపణలు వినిపించాయి. **కోర్ట్ ఆర్డర్ కౌంటర్లపై నిర్లక్ష్యం ఎందుకో ....**డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్ రూటే సపరేటు... అక్రమ నిర్మాణం ఫిర్యాదు అందితే సంబంధిత టౌన్ ప్లానింగ్ సుపీరియర్ గా చర్యలు తీసుకోవాల్సిన సార్ తమదైన శైలిలో మామూళ్లను వెనకేసుకుంటాడు. అక్రమ నిర్మాణదారుడుని కార్యాలయానికి పిలిపించుకొని కోర్టు ఆర్డర్ తెచ్చుకోమంటూ సలహాలు ఇవ్వడం ఈయన స్పెషాలిటీ. ఆ సలహాలు ఉచితమైనవి కాదు దానికో రేటు... అక్రమ నిర్మాణానికి మరో రేటు... సారు గారి నైజం అని అక్రమ నిర్మాణదారులు ఎంతోమంది చర్చించుకున్న దాఖలాలు అనేకం. స్టేటస్ కో ఆర్డర్ ఉంటే ఆర్డర్ వచ్చినప్పుడు నిర్మాణం ఎలా ఉందో అలాగే చూడాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ అధికారుల ది. కానీ డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్ అక్రమ నిర్మాణాలకు ఆర్డర్ అన్ని తానై తెప్పించి ఆ నిర్మాణం వైపు తలెత్తి చూడకుండా త్వరితగతిన నిర్మాణాలు చేసుకోవాలని చెప్తూ ఉంటాడని బిల్డర్లు పలుమార్లు పేర్కొన్నారు. **సార్ తెలియకుండా కోర్ట్ ఆర్డర్ తెస్తే.. ప్రత్యేక శ్రద్ధతో కౌంటర్. ..** డిప్యూటీ సిటీ ప్లానర్ కనుసైగల్లో కాకుండా ఏదైనా నిర్మాణదారుడు బిల్డింగ్ రక్షణ కోసం కోర్టు నుండి ఆర్డర్ తెచ్చుకుంటే ప్రత్యేక శ్రద్ధతో కౌంటర్ తయారు చేసి ఆర్డర్ ను వేకేట్ చేయించేంతవరకు వదిలిపెట్టరు. కొన్ని అక్రమ నిర్మాణాలు ఎలాంటి అనుమతులు లేకుండా నాలుగు అంతస్తులు నిర్మిస్తున్న కూడా దానికి స్వతహాగా వెన్నంటే ఉండి కోర్టు ఆర్డర్ తెప్పించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన ఘనత కూడా శ్రీనివాసుడిదే.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇలాంటి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని మల్కాజ్గిరి సర్కిల్ ప్రజలు వేడుకుంటున్నారు. ఏసీబీ విజిలెన్స్ జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సిందే?...

# చల్ల నరసింహారెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్

యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 17): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డికి తెలంగాణ రాష్ట్ర కార్మన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ముఖ్యమంత్రి నియమించారు. ఆదివారం ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చైర్మన్ పదవి ఎంపిక చేయడం చాలా సంతోషకరమన్నారు. జిల్లా ప్రజలకు మరింత సేవ చేయడానికి అవకాశం కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చల్ల. కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ రథసారథి చల్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## నారాయణగూడలో వైన్ షాపులపై పర్యవేక్షణ కరువు

**మొదటి పేజీ తరువాయి :**

వీరు మహి ళలు, బాలికల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే జరగబోయే సంఘటనకు ఎవరు బాధ్యులని పలువురు ప్రశ్నిస్తు న్నారు. అయినా ఎక్సైజ్ అధికారులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు ఈవైపు కన్నెత్తి కూడా చూడకపోవడం విస్మయానికి గురి చేస్తుంది. కనుక నిబంధనలను అతిక్రమించి మందుబాబులను బహిరం గంగా ప్రోత్సహిస్తున్న శ్రీ బాలాజీ వైన్స్ పట్ల చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. శ్రీ బాలాజీ వైన్స్ యాజమాన్యానికి అండగా నిలుస్తున్న ఎక్సైజ్ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని మహిళలు కోరారు. ఎక్సైజ్ అధికారులు అక్రమ మద్యం గంజాయి వంటి వాటిపై దాడులు జరపటమే కాకుండా మద్యం షాపుల పై కూడా కన్నేసి ఉంచాలని చెప్పారు. ఈ ప్రాంతంలో పోలీసులు పీకేటింగ్ నిర్వహిస్తూ ఉండాలని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

## 'హిందుత్వం' అంటే అన్ని వర్గాలను కలిపే వారధి

**మొదటి పేజీ తరువాయి :**

కోట్లాది మంది ప్రజలు తమవంతుగా విరాళాలు అందించారన్నారు. ధనిక, పేద, పట్టణం,గ్రామం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ మహత్తర ఘట్టంలో పాలుపంచుకున్నారని తెలిపారు. పది, ఇరవై, వంద ఇలా తమకు తోచిన కాడిన ఆ శ్రీరామచంద్రుడి ఆలయ నిర్మాణానికి విరాళాల రూపంలో అందజేశారన్నారు. కోట్లాది మంది భారతీయుల కల సాక్షాత్కారం అయిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న భక్తులు ఆ శ్రీరామచంద్రుడి దర్శనం కోసం వెల్లువలా తరలి వెళ్తున్నారని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. దేశం మరింత ముందుకు పోవడానికి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. జాతీయ స్థాయిలో స్థిరమైన ప్రభుత్వం ఉంటే దృఢమైన నిర్ణయాలు తీసుకుంటారనడానికి బీజేపీ ప్రభుత్వ పదేళ్ల పాలనే నిదర్శనమన్నారు. తెలంగాణలో అత్యధిక లోక్‌సభ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు.చేవెళ్లలో ప్రతి ఒక్కరూ బీజేపీకి ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు.

# బీజేపీకి ఓటేస్తే దేశాభివృద్ధికి ఓటేసినట్టే

## బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడి

హైదరాబాద్, మార్చి 17, 2024: భారతీయ జనతా పార్టీకి ఓటేయడం ద్వారాదేశాభివృద్ధికి ఓటు వేసినట్టేనని బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డిస్పష్టం చేశారు. శంకరపల్లి మండలం జనవాడ గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అంటే దేశం మీద భక్తి ఉన్న పార్టీ అన్నారు. దేశం అభివృద్ధి బాటలో నడవాలంటే బీజేపీ వెంట నడవాలన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నారు. లోక్‌సభ ఎన్నికలు నరేంద్ర మోడీ, రాహుల్ గాంధీ మధ్యేనన్నారు. అయితే, రాహుల్ గాంధీ పేరు చెప్పి ఓట్లు అడిగే ధైర్యం ఉందా?అని ప్రశ్నించారు. అందువల్లే అసాధ్యమైన హామీలతో ప్రజలను మభ్య పెట్టే పని చేస్తున్నారన్నారు. ఇంకో పక్క మతతత్వ పార్టీ అని బురద జల్లుతున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ మతతత్వ పార్టీ కాదన్నారు. బీజేపీ దృష్టిలో అందరూ సమానమేనన్నారు. కేంద్రం ఇస్తున్న పథకాలు అందరికీ అందుతున్నాయన్నారు.్భారతీయ జనతా పార్టీకి హిందుత్వం, జాతీయవాదం అనే సిద్ధాంతాలు కలవన్నారు. ఒక సిద్ధాంతం ఉన్న వ్యక్తికి అయినా, ఒక సిద్ధాంతం ఉన్న పార్టీకి అయినా ఒక దిక్కు, ఒక మార్గం ఉంటుందన్నారు. ఒక సిద్ధాంతం లేని వ్యక్తికి అయినా, ఒక సిద్ధాంతం లేని పార్టీకి అయినా ఒక దిక్కు, ఒక మార్గం ఉండదన్నారు. బీఆర్ఎస్ ఒక దిక్కు లేని పార్టీ అన్నారు. 2014 సమయంలో ఒక ఎంపీటీసీ గానీ, ఒక జెడ్పీటీసీ గానీ, ఒక ఎమ్మెల్యే గానీ లేని పార్టీ అన్నారు. ఆ పార్టీని నమ్మి గెలిపిస్తే కుటుంబ పార్టీగా మారిందన్నారు. ఈ రాష్ట్రాన్ని దోచుకున్నారన్నారు. నన్ను ముందు పెట్టి రంగారెడ్డి జిల్లాను, జనవాడ గ్రామాన్ని దోచుకున్నారన్నారు. ఏమైనా అంటే రియల్ ఎస్టేట్ అనేవారన్నారు. ఏడు లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణను ముంచేశారన్నారు. ఈరోజు తెలంగాణ నడుస్తుందంటే దానికి కారణం కేంద్రం అన్నారు. మనకు కరెంట్ వస్తుందంటే, మనకు లైట్లు వెలుగుతున్నాయంటే,మనకు పొలాల్లో పంపులు నడుస్తున్నాయంటే అది మోడీ వల్లేనన్నారు. కేసీఆర్ విద్యుత్ శాఖను అప్పులు పాలు చేసేశారన్నారు. రూపాయి బియ్యం ఇచ్చినా, ఉచితంగా ఐదు కేజీలు బియ్యం ఇచ్చినా అది మోడీయేనన్నారు. రైతులకు మద్దతు ధర ఇస్తుంది కూడా మోడీయేనన్నారు. యూరియా బస్తాకు సబ్సిడీ కూడా మోడీయే ఇస్తున్నారన్నారు. ఎందుకంటే, రూ. 2400 ఉండే యూరియా బస్తా, సబ్సిడీపై కేవలం రూ. 266 కే ఇస్తున్నారన్నారు. దేశ విభజన అనంతరం సరిహద్దులలో హద్దులు కట్టలేదన్నారు. దీంతో చైనా, పాకిస్తాన్ మన భూభాగాన్ని ఆక్రమించుకున్నాయన్నారు. ఇప్పుడు సరిహద్దులలో హద్దులు కడుతున్నారని చెప్పారు. ఒకప్పుడు మన దేశంలో వరదలు వస్తే అమెరికా, జపాన్, జర్మనీ వైపు చూసే వారమని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రపంచంలోని పేద దేశాలు భారత్ వైపు చూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, సభ అధ్యక్షులు శివ, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, శంకరపల్లి మండల అధ్యక్షులు రాములు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, రాజేందర్ సింగ్, కృష్ణా రెడ్డి,ప్రవీణ్, శ్రీకాంత్, యాదయ్య, రాజేష్, మణిభూషన్, టీ కుమారి, శివరాజ్, సురేష్, వెంకటేష్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు......

# కాంగ్రెస్ పార్టీలో చేరిన నందకిశోర్

**- ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి చేరడం నందకిశోర్ వ్యాస్ నైజం - పార్టీ నేతల్లో అసంతృప్తులు- విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడంలో ఆయనకు సాటి ఏవరు లేరు - నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో భూకబ్జాలకు పాల్పడడంలో కీలక పాత్ర పోషించినట్లు విమర్శల వెల్లువ**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగోషామహల్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్. పార్టీ ఇన్‌ఛార్జ్ నందకిశోర్ వ్యాస్ ఒక్కసారిగా బి.ఆర్.ఎస్. పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అటు బి.ఆర్.ఎస్. పార్టీ నేతలను, ఇటు కాంగ్రెస్ పార్టీ నేతలను, స్థానిక ప్రజలందరిని తీవ్ర ఆశ్చర్యంలో ముంచేత్తాడు. దీంతో నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతల్లోకూడ తీవ్ర అసంతృప్తులు నెలకున్నాయి. నందకిశోర్ వ్యాస్ నియోజకవర్గంలో డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు పెట్టడంలో ఎంతో ముందుండడం, తనకు వ్యతిరేకంగానున్న వారిని డబ్బులతో వారిని లోబర్చుకోవడంలో ఆయన ఎంతో సిద్ధహస్తుడని స్థానికంగా విమర్శిస్తుంటారు. నందకిశోర్ వ్యాస్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇక నియోజకవర్గంలో నందకిశోర్ వ్యాస్‌యే అన్ని విషయాల్లో చక్రం తిప్పుతాడని, ఇక తాము ఆయన చేతిలో కీలుబొమ్మగా మారే దుస్థితి నెలకుంటుందనే విమర్శలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతల్లో వినవస్తున్నాయి. నందకిశోర్ వ్యాస్ రాత్రికి రాత్రే పార్టీలను మార్చడంలో ఎంతో సిద్ధహస్తుడని నియోజకవర్గంలో తీవ్ర విమర్శలు వినవస్తున్నాయి. ప్రారంభంలో ఆయన టి.డి.పి. పార్టీలోనే చాలా ఏళ్ళపాటు ఉంటూ కొంత మేరకు ఆర్థికంగా ఏదిగినట్లు, అనంతరం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అప్పట్లో ఆ పార్టీలో కొన్ని ఏళ్ళపాటు పార్టీలో కొనసాగి,అనంతరం బి.జె.పి. పార్టీలో చేరారు. అప్పట్లో బి.జె.పి. పార్టీ తనకు ఏమ్మెల్యే టిక్కెట్టును ఇవ్వలేదనే కోపంలో ఏకంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఏన్నికల బరిలోదిగి ఘోరమైన ఓటమిని ఆయన చవిచూసిన విషయం స్థానిక ప్రజలందరికి తెలిసిందే. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో కొంత కాలం ఉండి, ఆకస్మాత్తుగా బి.ఆర్.ఎస్. పార్టీలో చేరారు. ఇక బి.ఆర్.ఎస్. పార్టీలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో ఆయన తిరుగులేని నాయకుడుగా వ్యవహారించారు. నియోజకవర్గంలో,నగరంలో ఏ ఒక్క బహిరంగ సభలుగాని, ధర్నాలు,సమావేశాలు,రోడ్డు షోలు ఎంతో దిగ్విజయంగా నిర్వహించడంలో ఆయనకు మహిళల మద్దతు అధికంగా ఉందనేది అందరికి తెలిసిందే. బి.ఆర్.ఎస్. పార్టీ ఆధీష్టానం ఆయనకు నియోజకవర్గంలో పార్టీమీద పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందని, ఇదే నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులను కాదని, కొత్తగా పార్టీలో చేరిన నందకిశోర్ వ్యాస్‌కే అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని పార్టీ నేతల్లోనే తీవ్ర విమర్శలు విన వచ్చాయి. అంతేగాక ఇటీవల జరిగిన అసెంబ్లీ ఏన్నికల్లో బి.ఆర్.ఎస్. పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థిగా టిక్కెట్టును ఇచ్చినప్పుడుకూడ పార్టీ సీనియర్ నేతలంతా తీవ్రంగా వ్యతిరేకించారు. అయినప్పటికి, పార్టీ అధీష్టానం నందకిశోర్ వ్యాస్‌కే పార్టీ టిక్కెట్టును కేటాయించగా, ఆయన ఘోరంగా ఓటమి పాలయ్యారు. అంతేగాక గత బల్దియా ఏన్నికల్లో బేగంబజార్ డివిజన్‌నుంచి తన సొంత కూతురుకు టిక్కెట్టు ఇప్పించినప్పటికి, ఏమాత్రం సొంత కూతురును గెలిపించుకోలేకపోయారని అప్పట్లోనే,బి.ఆర్.ఎస్. నేతలే స్వయంగా విమర్శించిన విషయం స్థానికులకు తెలిసిందే. ఒకే ఒక్క డివిజన్‌నుంచి సొంత కూతురినే గెలిపించలేని వ్యక్తి ఏకంగా సిట్టింగ్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌మీద పోటీ చేసి గెలవడం అంతా ఆశామాషీకాదని అప్పట్లోనే స్థానిక సీనియర్ బి.ఆర్.ఎస్. నేతలే బాహాటంగా పేర్కొన్నప్పటికి, ఏమాత్రం ఈ విషయాన్ని పార్టీ ఆధీష్టానం పట్టించుకోకుండ చివరికి నందకిశోర్ వ్యాస్‌కే పార్టీ టిక్కెట్టును కేటాయించినప్పటికి, నందకిశోర్ వ్యాస్ మాత్రం అసెంబ్లీ ఏన్నికల్లో ఘోరంగా ఓటమి పాలయ్యాడు. అప్పట్లోనే ఏన్నికల ప్రచారంలో ఒకవేళ తాను అసెంబ్లీ ఏన్నికల్లో ఓటమి పాలైతే, తాను రాజకీయాలనుంచి శాశ్వతంగా తప్పుకుని రాజకీయ సన్యాసం తీసుకుని, తన పాత వ్యాపార వృత్తి అయిన "పిత్తల్ –తాంబా" వ్యాపారాన్ని చేపట్టి బ్రతుకు జీవనంను గడుపుతానని బహిరంగంగా ప్రకటించారు. అయితే, అసెంబ్లీ ఏన్నికలు ముగిసిపోయి మూడు నెలలు అయినప్పటికి, నేటికి ఆయన రాజకీయ సన్యాసం తీసుకోకుండ, ఆకస్మాత్తుగా బి.ఆర్.ఎస్. పార్టీని విడిచిపెట్టి,కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఒక్కసారిగా బి.ఆర్.ఎస్. పార్టీ నేతల్లో నందకిశోర్ వ్యాస్ ఆకస్మికంగా కాంగ్రెస్ పార్టీలో చేరికపట్ల పెను తుఫానును సృష్టించింది. గోషామహల్ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్. పార్టీకి అన్ని తానై,పార్టీ కార్యక్రమాలకోసం విచ్చలవిడిగా డబ్బులు ఖర్చుపెడుతూ పార్టీ పేరు,ప్రతిష్టలను నిలబెట్టిన నందకిశోర్ వ్యాస్ ఆకస్మాత్తుగా పార్టీని విడిచిపెట్టి,కాంగ్రెస్ పార్టీలో చేరడంతో, ఒక్కసారిగా ఇంతకాలం కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఎంతో నీతి,నిజాయితీగా,ఏలాంటి అవినీతి మచ్చలేకుండా,నియోజకవర్గంలో స్థానికులు ఏదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న బద్దం సతీష్ గౌడ్ సైతం తీవ్ర షాక్‌కు గురిఅయ్యారు. అసెంబ్లీ ఏన్నికల్లో బి.ఆర్.ఎస్. నేతలతో ఢీ అంటే ఢీ అనే విధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం ఎంతో శ్రమించిన బద్దం సతీష్ గౌడ్‌మాత్రం నందకిశోర్ వ్యాస్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపట్ల జీర్ణించుకోలేకపోతున్నారు. గతంలో గోషామహల్ నియోజకవర్గంలోని బి.ఆర్.ఎస్. నేతల ఆగడాలు అంత ఇంతాకాదు సుమా.... భూకబ్జాలు,అక్రమ భవన నిర్మాణాలు చేపట్టడంలో, అనుమతి లేకుండా అధునీక భవన నిర్మాణాలు చేపట్టేవారిని బెదిరించడంలో కూడ ఈ పార్టీకి చెందిన కొందరు బి.ఆర్.ఎస్. నేతలు ముందు వరుసలో ఉన్నారనేది నియోజకవర్గంలో కోడైకూసింది. బి.ఆర్.ఎస్. ప్రభుత్వం అధికారంలో ఉందనే ధీమాతో ఈ పార్టీకి కొందరు నేతలు తమ ఇష్టానుసారంగా వ్యవహారించారనేది స్థానిక ప్రజల్లో తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఏన్నికల్లో బి.ఆర్.ఎస్. గోషామహల్ నియోజకవర్గంనుంచి ఏన్నికల్లో పోటీచేసిన నాటి బి.ఆర్.ఎస్. గోషామహల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ నందకిశోర్ వ్యాస్ ఏన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులను నీళ్ళలాగా ఖర్చుచేసినప్పటికి,చివరికి బి.జె.పి. అభ్యర్థి ప్రస్తుత ఏమ్మెల్యే టి. రాజాసింగ్ చేతిలో ఘోరంగా ఓటమి పాలైన విషయం అందరికి తెలిసిందే. అయినా నందకిశోర్‌వ్యాస్ అంటేనే ఓ ప్రత్యేకత ఉంటుంది. ఏందుకంటారా.... ఆయన ప్రారంభంలో టి.డి.పి. పార్టీనుంచి రాజకీయ ఆరంగేట్రం చేసి,కొంత కాలం టి.డి.పి.పార్టీలో చక్రం తిప్పి, ఆ తర్వాత బి.జె.పి. పార్టీలో, ఆ పార్టీలో కొంత కాలంపాటు ఉండి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోవడంతో, బి.ఆర్.ఎస్. పార్టీలో చేరి, పార్టీలో అంచెలంచేలుగా ఏదిగి, గోషామహల్ నియోజకవర్గంలో తిరుగులేని బి.ఆర్.ఎస్. నేతగా చక్రం తిప్పడమేగాక, ఏకంగా నగరానికి చెందిన మంత్రులను తనవైపు ప్రసన్నం చేసుకుని,వారితోనే వ్యాపార,రాజకీయ లావాదేవీలు కొనసాగించినట్లు,మంత్రుల అండ చూసుకుని,నియోజకవర్గంలో ఇష్టానుసారంగా వ్యవహారించడమేగాక, భూకబ్జాలకు పాల్పడినట్లు స్థానికంగా ఆయనమీద తీవ్ర ఆరోపణలు వినవచ్చాయి. ఏది ఏమైనా గోషామహల్ నియోజకవర్గంలో ఏక్కడ చూసిన నందకిశోర్ వ్యాస్ ఆకస్మాత్తుగా కాంగ్రెస్ పార్టీలో చేరికపట్లనే ప్రధానంగా చర్చానీయాంశంగా మారింది. నందకిశోర్ వ్యాస్ కాంగ్రెస్ పార్టీలో చేరికపట్ల స్థానిక సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతల స్పందన ఏలా ఉంటుందో తేలవల్సింది ఉంది. ఇదిలా ఉండగా త్వరలో లోక్‌సభ ఏన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటినుంచే నందకిశోర్ వ్యాస్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ ఆదరణను తీసుకువచ్చే దిశగా పావులు కదుపుతున్నట్లు, అందుకు తన అనుచరులతో,మహిళలతో ప్రత్యేకంగా సమీక్షించి,కాంగ్రెస్ పార్టీలోకూడ తిరుగులేని నాయకుడిగా చెలామణి అయ్యేందుకు తగిన కసరత్తును ప్రారంభించినట్లు తెలిసింది. అయితే బి.ఆర్.ఎస్. పార్టీని విడిచిపెట్టి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నందకిశోర్ వ్యాస్‌తో,స్థానిక కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేతలు ఏవిధంగాకల్సి కాంగ్రెస్ పార్టీకోసం పనిచేస్తారో వేచిచూడాలి.

# చేనేత సంత.. మగువ పులకింత

**-చేనేతను ప్రతి ఒక్కరు ఆదరించాలి : ప్రియాంక రామణ్**

**- కళింగ కల్చరల్ హాలులో చేనేత.. పట్టు ఉత్పత్తుల ప్రదర్శన షురూ !**



హైదరాబాద్, మేజర్ న్యూస్: గ్రామీణ హస్తకళా వికాస్ సమితి నేతృాఎత్వంలో బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లో ని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన జాతీయ పట్టు వస్త్ర ప్రదర్శన టాలీవుడ్ నటి ప్రియాంక రామణ్ ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృాఎతి లో సిల్క్, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందనీ, నేటికి వాటిపై వన్నె తగ్గలెదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని అన్నారు. చేనేత కారులు ఎంతో శ్రమతో రూపొందించే హ్యాండ్ లూమ్ వస్త్ర ఉత్పత్తులను అందరూ మరింత ఆదరించినప్పుడే వారి కష్టానికి తగ్గా ఫలితం దక్కుతుందన్నారు. ప్రదర్శన మేనేజర్ తిరుపతి సతీష్ మాట్లాడుతూ, ఈ నెల 24 వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 నగరాల నుండి చేనేత కారులు , చేతి పని బృాఎందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 50 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

## 19న యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కెనడా అడ్మిషన్ డే

**- యూని ఎక్స్ పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్**




బంజారాహిల్స్, మేజర్ న్యూస్ :యు ఎస్ ఏ, కెనడా దేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థిని విద్యార్థుల కోసం యూని ఎక్స్ పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 19న సోమాజిగూడ లోని సంస్థ కార్యాలయంలో యు ఎస్ ఏ అడ్మిషన్ డే ను నిర్వహిస్తున్నట్లు సంస్థ ఆపరేషన్ హెడ్ ఉమా తెలిపారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... యు ఎస్ ఏ, కెనడా, చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది ఒక సువర్ణ అవకాశం అని అన్నారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ లో పాల్గొనే విద్యార్థులు, తల్లిదండ్రులు వీసా రికట్మెంట్స్, అడ్మిషన్ రికట్మెంట్స్, స్కాలర్షిప్ ఆప్షన్స్, లాంగర్ స్టే బ్యాక్ ఆప్షన్స్, ట్రావెల్ అప్డేట్స్ ప్రవేశానికి హామీ తదితర అంశాలపై నేరుగా యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించి తమ సందేహాలను నివృాఎత్తి చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9912328645 నెంబర్ ను సంప్రదించవలసిందిగా కోరారు.

# మర్వాం - రెసొనేటింగ్ రెసిలెన్స్ ఆధ్వర్యంలో 'ఆటిజం ఆరా' కార్యక్రమం...



సోమాజిగూడ/మేజర్ న్యూస్ ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఉన్న వ్యక్తుల కోసం సేవలందించడానికి విశేషంగా కృాఎషి చేస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ 'మర్వామ్ – రెసొనేటింగ్ రెసిలెన్స్' ఆధ్వర్యంలో నగరం వేదికగా ప్రత్యేక కార్యక్రమం ఆటిజం ఆరాను నిర్వహించింది. సామాజికంగా అందరినీ కలువుకుపోవడానికి విజ్ఞానం, సాంస్కృాఎతిక ప్రదర్శనలతో రూపొందించబడిన ప్రత్యేక కార్యక్రమం 'ఆటిజం ఆరా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2 – రోజుల జాతీయ సమావేశం ఆటిజం ఒడిస్సీ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటి–నిర్మాత లక్ష్మి మంచు, సంగీత దర్శకుడు–స్వరకర్త–గాయకుడు ఆర్పీ పట్నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథుల్లో కామిని సరాఫ్, మంజు కళానిధి, అర్చన సురేష్, తెలంగాణా సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ , తెలంగాణ ప్రభుత్వ సి.ఎస్.అర్ విభాగం మరియు కో – కర్మ వ్యవస్థాపకుడు తరుణ్ కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నబత్ లఖానీ మాట్లాడుతూ ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్తో బాధపడుతున్న వ్యక్తులకు అవగాహనతో పాటు అంగీకారం–చేరికను పెంపొందించడంలో ఆటిజం ఆరా కీలక పురోగతిని సూచిస్తుందని అన్నారు. ఈ ఉదాత్తమైన ప్రయత్నంలో ప్రోత్సాహమందించడానికి చేతులు కలపవలసిందిగా వాటాదారులు, మద్దతుదారులను మర్వాం ఆహ్వానిస్తుందని తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE ADDL.JUNIOR CIVIL JUDGE:: RANGA REDDY DISTRICT:: AT HAYATHNAGAR.**

O.S.No. 184 of 2024

Between:

Smt.Paka Satyamma & Others ... Plaintiffs

AND

The State of T.S.-Rep.by Tahasildhar/Mandal Revenue Officer, Abdullapurmet zandal & Another ... Defendants

To

All Concerned ... Defendant No.2

Please take notice that the above named Plaintiffs have filed the above suit against the Defendants for Declaration to declare the Plaintiffs are the legal heirs and successors of Late Paka Sarangapani in respect of the suit schedule property mentioned hereunder and same is posted to 02-04-2024 for objections of the Defendant No.2. If any person or persons have any objection, right, claim, title or interest over the suit schedule property on behalf of the Defendant No.2 may appear before the above mentioned court on 02-04-2024 at 10.30 A.M. through person or their advocate, otherwise the Hon'ble Court may be pleased to pass an appropriate order in the above case.

SCHEDULE PROPERTY

That the Plot No.96 in Block 'B' in Survey No.167/2 to 167/11 and 164 to 166, to an extent of 200 Sq.Yards, situated at Koheda Village, Hayathnagar Revenue Mandal (presently Abdullapurmet Mandal), Ranga Reddy District, the boundaries are as follows: North: Plot No.95, South: Plot No.97 , East : 33' Wide Road, West : Plot No.105

// BY ORDER OF THE HON'BLE COURT //

**C. VIJAYAKUMAR,** Advocate
H.No.4-3-128, Plot No.25, Sri Sai Colony, Phase-2, Opp: A.I.R. Transmission Centre, Hayathnagar – 501 505. Ranga Reddy District, Telangana State. Cell No.98481-38993, Counsel for the Plaintiffs.

**IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE, AT HAYATHNAGAR**

O.S.NO: 169 OF 2024

Between:

1). Mohammed SayeedKhan,S/o Late Mohammed Siddiq Khan,Age about65 years, Occ: Business,
2).AhmediBanu, W/o Mohammed Sayeed Khan,Age about 61 years, Occ: Household,
3). Mohammed Waheed Khan, S/o Mohammed Sayeed Khan, Age about39years, Occ: Business,
4). Mohammed Touheed Khan, S/o Mohammed Sayeed Khan, Age about 36 years, Occ: Business,
5). Ayesha Siddiqua, W/o MohdHyder Ali Khan, Age about 38 years, Occ: Household,R/o H.No: 9-10-252/53, Risala Bazar, Golconda, Hyderabad-500008. Plaintiffs No 1 - 4 are R/o H.No:9-8-193/2/1, Bada Bazar, Ali Khair Complex Golconda, Hyderabad - 500008. ...Plaintiffs

A N D

1). The Tahsildhar, Abudullapurmet Mandal, having office at Abudullapurment, Rangareddy District.
2). All Concerned ...Defendants

NOTICE

The above named Plaintiffs No. 1 to 5 have filed the above O.S. seeking to declare the Plaintiffs No. 1 to 5 as the legal heirs of Late Mohammed Abdul Hameed Khan who died on on31-03-2016.The said O.S. stands posted on 04.04.2024 at 10.30 A.M. If anybody have got any objection for grant of the above relief in favour of the said Plaintiffs No. 1 to 5 they may file their objections before the under signed on the said date. Otherwise the matter will be heard and decided as per the law.

// BY ORDER OF THE COURT //

**MOHAMMED FHEROJ,** LL.B.
ADVOCATE.
Office Address: Plot No 105, Mazdoor RTC Colony, Near Gopi Krishna Temple. Hayathnagar, RR Dist- 501505
Cell:9553583585

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలు

# నిర్వహించిన కార్పొరేటర్ వంగమదుసుదన్ రెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ధర్మాన్ని కాపాడడం ఒక్కరి వల్ల సాధ్యపడదని ,హిందుత్వాన్ని ప్రేమిస్తూ సనాత న ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువు పై ఉందని చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీనిధి కాలనీలో నెలకొన్న శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వుష్కరోత్సవ ప్రయుక్త వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఆలయ పాలకమండలి కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డిని ఆహ్వానించి శాలువాతో సన్మానించారు.అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ వైకుంఠధాముడు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం అదృాఎష్టంగా భావిస్తున్నాను అన్నారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణ కోసం 5 వందల సంవత్సరాల హిందువుల నిరీక్షణ నేడు ప్రధాని మోడీతో సహకారమైందని అన్నారు.



## శ్రీనిధి కాలనీలో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్ఘాట్ సమీపంలోని శ్రీనిధి కాలనీలో నెలకొన్న శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న వుష్కరోత్సవ ప్రయుక్త వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అశేష భక్త జనావళి మధ్య అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్చారణలతో కన్నుల పండువగా జరిపించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఆసౌకర్యం కలగకుండా పాలకమండలి ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టింది. ప్రతి ఏడాది కాలనీవాసులు ,భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలను ఘనంగా జరువుకోవడం ఆనవాయితీగా వస్తుందని పాలకమండలి సూచించారు. ఉ గం8-35 నిల నుండిశాంతి పాఠం, ధ్వారాతోరణ, ధ్వజకుంభ ఆరా. దన, చతుస్థానార్చన నిత్యహోమం, పూర్ణాహుతి, బలిహరణ. 10-00 గంలకు శ్రీ పద్మావతి, గోదా సమేతశ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం మ 1-00 గంలసా 5-30 నిలనుండి 8-00 గంల వరకు తదియారాధన (అన్నదాన) కార్యక్రమము నిర్వహించారు.విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, చతుస్థానార్చన, నిత్య హోమం, గరుడ వాహనముతో తిరువీధోత్సవం, బలిహరణ, నివేదన, తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమాలు జరిపించారు.

## ఇండియాలో జపనీస్ మేజర్స్ టయోటా సుషో సెకామ్ 1,000 కోట్లతో రెండవ మల్టీ-సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : పెద్ద కమ్యూనిటీలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించాలనే నిరంతర ప్రయత్నంలో, సక్రా వరల్డ్ హాస్పిటల్ బెంగళూరులో కొత్త అత్యాధునిక సదుపాయం కోసం తన దూరదృాఎష్టి ప్రణాళికను ప్రకటించింది. ప్రముఖ ఎంఎన్ సి హాస్పిటల్ గ్రూప్ యొక్క 10వ వార్షికోత్సవ వేడుకలలో ఈ ముఖ్యమైన సందర్భం గుర్తించింది.హెల్త్కేర్ మేజర్ సెకామ్ మెడికల్ సిస్టమ్, ట్రేడింగ్ సమ్మేళనం టయోటా సుషో మధ్య సహకారం ద్వారా జపనీస్ ఇన్నోవేషన్, టెక్నాలజీ ద్వారా ఆధారితమైన భారతదేశవు మొదటి 100% ఎఫ్ డీఐ మల్టీ-సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సకాం. వ్యూహాత్మ కంగా బెంగళూరు నార్త్లోని బనస్వాడిలో రూ. 1,000 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించబడుతోంది, సక్రా యొక్క కొత్త సదుపాయం 500 పడకల సామర్థ్యంతో 600,000 చదరవు అడుగుల విస్తీర్ణంలో విశాలమైన నిర్మాణ ప్రాంతాన్ని కలిగి ఉంటుంది. ఈ విస్తరణ స్థానిక కమ్యూనిటీ, అంతకు మించి సాటిలేని ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో సక్రా యొక్క నిబద్ధతను సూచిస్తుంది.అలాగే తాజా హెల్త్కేర్ ప్రాజెక్ట్ అపూర్వమైన వైద్యపరమైన వురోగతులు, సాంకేతిక ఆవిష్కరణలను భారతీయ తీరాలకు అందిస్తుంది.

## భజరంగ్ సేనాలో పలువురికి పదవుల కేటాయింపు

# పత్రాలను అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు సేనా రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆదివారం పలువురికి పదవులను కేటాయించారు. ఈ మేరకు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ప్రత్యేకంగా నగర యూత్ ప్రెసిడెంట్‌గా రాజశేఖర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా అమిత్ జైస్వాల్,వి. చైతన్యకుమార్,సోమేష్ సోను, ఎం.శ్రీధర్,ఆజయ్,వివేక్ హిండోచాలకు నియామక పత్రాన్ని అందజేసి మెడలో కండువాకప్పి బజరంగ్ సేనాలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు సూర్య శుక్లా, వినయ్ తివారీ,నందకిశోర్ అగర్వాల్, వై.శ్రీనివాస్,శ్రీనివాస్ గుప్తా,మనోజ్, తారాజీత్ సింగ్,రాజారామ్,నరేష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.




## గోషామహల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ పదవీకోసం దినేష్ యాదవ్ ప్రయత్నాలు

- నాకు నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల -స్వచ్ఛంధ సంస్థల సహకారం
- నియోజకవర్గం ఇన్‌ఛార్జీ పదవీని కేటాయిస్తే - పార్టీ ప్రతిష్టను మరింత పెంచుతా
- నియోజకవర్గం ఇన్‌ఛార్జీ పదవీకోసం పార్టీ ఆధీష్టానంతో సంప్రదింపులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం టి.డి.పి. నేత, సంఘ సేవకుడు,అన్ని కుల సంఘాలతో మంచి సత్సంబంధాలు పెంచుకుంటూ గత చాలా కాలంగా టి.డి.పి. పార్టీలోనే ఉంటూ స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటున్న దినేష్ యాదవ్ ఆకస్మాత్తుగా టి.డి.పి. పార్టీని విడిచిపెట్టి కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు తగిన సన్నాహేలు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిసింది. ఇప్పటికే దినేష్ యాదవ్ పార్టీ ఆధీష్టానంకు చెందిన పలువురు సీనియర్ కాంగ్రెస్ అగ్రనేతలనుకూడకల్సినట్లు తెలిసింది. ప్రధానంగా దినేష్ యాదవ్ గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ పదవీకోసం పార్టీ ఆధీష్టానానికి నివేదించినట్లు తెలిసింది. గతంలో దినేష్ యాదవ్ ధూల్‌పేట్ డివిజన్‌నుంచి టి.డి.పి. అభ్యర్థిగా ఏన్నికల్లో పోటీచేసి,కొన్ని వేల ఓట్లతో ఓటమి పాలైన విషయం అందరికి తెలిసిందే. దినేష్ యాదవ్‌కు అన్ని పార్టీల నేతలలతో మంచి సత్సంబంధాలు ఉండడమేగాక, ఆయనతో అన్ని పార్టీల నేతలుకూడ ఎంతో స్నేహపూర్వకంగా పలకరిస్తుంటారు. అందుకు ఆయనకూడ వారితో స్నేహ పూర్వకంగా వ్యవహారిస్తుంటారు. ఆయనకు అన్ని కుల సంఘాల ప్రజలతో,నేతలతోకూడ మంచి సత్సంబంధాలు ఉన్నాయి. గోషామహల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ పదవీమీద దినేష్ యాదవ్ గంపెడు ఆశలు పెట్టుకున్నారు. నియోజకవర్గం ఇన్‌ఛార్జీ పదవీకోసం ఆయన కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నేతలనుకల్సి తనవంతు ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు తెలిసింది. అయినా గోషామహల్ నియోజకవర్గం బి.జె.పి.కి కంచుకోటలాంటిది. ఈలాంటి నియోజకవర్గంలో బి.జె.పి.ని గట్టీగా ఢీకొట్టే నాయకుడు అవసరమని పార్టీ ఆధీష్టానం భావిస్తున్నట్లు తెలిసింది. గోషామహల్ నియోజకవర్గంకు సమర్థుడైన పార్టీ ఇన్‌ఛార్జీకి పదవీ బాధ్యతలను కట్టబెట్టాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఆధీష్టానం ఉంది. ఏందుకంటే ఇక్కడి నియోజకవర్గంనుంచి టి. రాజాసింగ్ ప్రాతినిధ్యం వహిస్తుండడంతో, రాబోవు బల్దియా ఏన్నికలను దృష్టిలో పెట్టుకుని, గోషామహల్ నియోజకవర్గానికి సమర్థుడైన నాయకుడికి ఇన్‌ఛార్జీ పదవీ బాధ్యతలను అప్పటించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో పార్టీ ఆధీష్టానం ఇక్కడి నియోజకవర్గం ఇన్‌ఛార్జీ పదవీని ఏవరికి కేటాయిస్తుందో కొంతవరకు ఆగవల్సిందే.!




కాప్రా, మేజర్ న్యూస్.. గ్లకోమా వీక్ సందర్భముగా సోలిస్ ఆసుపత్రి డాక్టర్ అశోక్, డాక్టర్ ఆనంద్ , డాక్టర్ నమ్రత లు ర్యాలీ , అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రజలలో గ్లకోమా పై అవగాహనా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్స్ మాట్లాడుతూ గ్లకోమా అనేది ఆప్టిక్ నరాలకి హాని కలిగించే వ్యాధి అని ,ఆప్టిక్ నరాల దెబ్బతినడం వల్ల అంధత్వం ఏర్పడవచ్చు అని, వయస్సుతో పాటు గ్లకోమా ముప్పు పెరుగుతుందని, 40 ఏళ్ళు పైబడిన వారిలో ఈ సమస్య ఎక్కువ వస్తుందని తెలిపారు. కోలుకోలేని దృాఎష్టి నష్టానికి గ్లకోమా ప్రధాన కారణం గ్లకోమాను ముందుగా గుర్తించడం వలన మరింత దృాఎష్టి నష్టాన్ని నివారించవచ్చు అని అన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 37 కార్పొరేషన్ల చైర్మన్ లను నియమించినందుకు అందులో యస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నగరిగారి ప్రీతం కి అవకాశం కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఆదివారం మేడ్చల్ జిల్లా యస్సీ విభాగం అధ్యక్షులు పత్తీ కుమార్ హైదరాబాదులోని ముఖ్యమంత్రి గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలియజేశారు. **(కాప్రా, మేజర్ న్యూస్)**

# చేవెళ్లలో బీజేపీ విజయం ఖాయం

## - బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీతారెడ్డి





హైదరాబాద్,మేజర్‌న్యూస్‌ః చేవెళ్లలో భారతీయ జనతా పార్టీ విజయం ఖాయమని ఆ పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతారెడ్డి తెలిపారు. బాడంగ్ పేట వాకర్స్ క్లబ్‌లో ఆదివారం ఆమె వాకర్స్ ను ఉద్దేశించి మాట్లాడారు. చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుస్తారన్న నమ్మకం ఏర్పడిందన్నారు. ఎందుకంటే, ఎక్కడకు వెళ్లినా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృాఎద్ధి కార్యక్రమాలను చెప్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు, లోక్‌సభ ఎన్నికలకు తేడా ఉంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు వచ్చేసరికి స్థానిక అంశాలకు, లోక్‌సభ ఎన్నికలకు వచ్చేసరికి జాతీయ అంశాలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. తెలంగాణాలో అత్యధిక స్థానాలను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజల మనిషన్నారు. ఆ కుటుంబానికి రాజకీయాలతో విడదీయరాని సంబంధం ఉందన్నారు. విశ్వేశ్వర్ రెడ్డి చాలా మంచి మనిషన్నారు. ఉపకారమే తప్ప అపకారం చేయని వ్యక్తిత్వం ఆయనదన్నారు. ఆయన లాంటి వారు చట్ట సభలలో ఉంటే.. చట్ట సభలకు వన్నె తెచ్చిన వారవుతారన్నారు. ఆయన అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు. ఆయన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. చేవెళ్ల అభివృాఎద్ధిలో ఆయన్ను భాగం చేద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకత వ్యవస్థకు ఆదర్శనీయం



హైదరాబాద్, మేజర్ న్యూస్: మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకత ఈ సమాజానికి ఆదర్శనీయమని ఆదివారం జరిగిన సమావేశంలో నిరూపమైనది. హిందూ జన జాగరణ వేదిక, కార్వాన్ బీసీసీఐ (కార్వాన్ శాఖ) సయుక్తంగా కార్వాన్ లో ఉన్న యువత మహిళలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పారిశ్రామిక అభివృాఎద్ధిపై ప్రోత్సహించడం తో పాటు స్వయం ఉపాధి కీ అవసరమైన ఆర్థిక సహాయం కోసం గొప్ప అవగాహన కార్యక్రమం శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలో ఉన్న యువతతో పాటు మహిళా సశక్తి తో కేంద్ర ప్రభుత్వం మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అందించే అనేక ప్రాయోజిత సంక్షేమ పథకాలు 10,000 రూపాయలు నుండి 2 కోట్ల రుణాలు పొందే విధానం వివరిచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బీసీసీఐ (బ్యాక్వర్డ్ క్లాస్ ఇండస్ట్రీ చాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండియా) అద్యక్షులు చేరాల నారాయణ ఆపూరి క్రిష్ణ మూర్తి, కార్యవర్గ సభ్యులు బీసీసీఐ 300 పైన మహిళలు యువకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోన్ లకు సంబంధించి వివరించడంతో పాటు లోన్ కీ సంబంధించి ఏ విధమైనా పక్రియ ఉంటుందో వివరించడం జరిగింది.



# తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా మల్‌రెడ్డి రాంరెడ్డి

## - ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

## - ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మల్‌రెడ్డి కృతజ్ఞతలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎల్బీనగర్ నియోజకవర్గంనకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా ఆదివారం మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసే కాంగ్రెస్ పార్టీ ద్వారా అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, పార్టీ పటిష్టత కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తు ముందుకు సాగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత స్పూర్తితో పార్టీ కోసం పని చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతామని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థిని బారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా మల్‌రె డ్డి రాంరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఇతర పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ శ్రీ శ్రీ గాలి పోచమ్మ తల్లి జాతర మహోత్సవ వేడుకలు



దుండిగల్ మేజర్ న్యూస్ : పటాన్ చెరువు నియోజకవర్గం గడ్డపోతారం మండలం కిష్టాయిపల్లి గ్రామంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ గాలి పోచమ్మ తల్లి జాతర మహోత్సవం, ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండి వారంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం యంపిపి రవీందర్ గౌడ్, ఎంపిటిసి జనా బాయి, మాజీ సర్పంచ్ ప్రకాష్ చారి, నాయకులు వేణు, వెంకటేష్, పద్మారావు, నందు, హరీష్, భారత్, చందు ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత అరెస్టు అమానుష చర్య

## బీ.ఆర్.ఎస్ వనస్థలిపురం అధ్యక్షులు చింతల రవికుమార్‌గుప్తా



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ జాగృతి చైర్మన్, మాజీ ఎంపి కల్వకుంట్ల కవితను ఈడి అరెస్టు చేయడం అమానుషచర్య అని వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ అన్నారు. గతంలో కవితపై ఎఫ్ఐఆర్‌లో పేరు లేదని, కేవలం విచారణ చేసివెళ్లారన్నారు. ప్రస్తుతం విచారణ పేరుతో వచ్చి అక్రమంగా అరెస్టు చేయడం ఏంటని మండిపడ్డారు. రాజకీయ కుట్రలో భాగంగానే కవితను అరెస్టు చేశారని ఆయన తెలిపారు. మొదటి విచారణ మాత్రమే అని వచ్చిన వారు తర్వాత అరెస్టు ఎలా చేస్తారని చింతల ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలు వస్తున్న సందర్భంగా కావాలిన కవితను అరెస్టు చేశారని విచారణకి వచ్చే ముందే తిరుగు ప్రయాణంలో కవిత పేరుపై టికెట్ బుక్ చేసుకొని రావడంపై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కుట్ర పూర్తి చర్యలు మానుకొని కవితను విడుదల చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆంధోళన కార్యక్రమాలు తప్పవన్నారు. కవితను విడుదల చేసి కేంద్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఈ సందర్భంగా చింతల రవికుమార్ డిమాండ్ చేశారు.

# ఈటెల రాజేందర్ చేతుల మీదుగా వంగర వారి పంచాంగం ఆవిష్కరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : డా .వంగర రవి శంకర శర్మ చే గుణించబడిన వంగరవారి శ్రీ క్రోధి నామ సంవత్సర గంటల పంచాంగము ఆదివారం కేంద్ర బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఈటెల రాజేందర్ చేతుల మీదగా ఆవిష్కరించబడినది. ఈ కార్యక్రమములో పంచాంగకర్త డా. వంగర రవి శంకర శర్మ సిధాంతి మాట్లాడుతూ పంచాంగము మన హిందు ధర్మ మూలాధారము అని అభిప్రాయ పడ్డారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ శ్రీ గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ సేవలను, రవి శంకర్ పంచాంగములో చేసినటువంటి కృాఎషిని కొనియాడారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, మాధవరం కాంతారావు , వెలగ శ్రీనివాస్, నామాల శ్రీనివాస్, డా. రవి శంకర శర్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు అభినందనీయం



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై బీసీ సోదరులలో ఆనందం వ్యక్తమవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుకు కృఎతజ్ఞతగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట వాస్తవ్యులైన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓ బి సి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, డాక్టర్ రామగాల. పరమేశ్వర్ వరంగల్ లోక్సభ కంటెస్టెంట్ అభ్యర్థి ఆధ్వర్యంలో ఢిల్లీ తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన మన ప్రియతమా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి, భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, షబ్బీర్ అలీ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తూము వినయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ లక్ష్యంగా ప్రియతమ నాయకులు మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకెళు తుందన్నారు ప్రతికూలంలోనూ ధనవంతులు ఉన్నట్లే పేదవారు ఉంటారని వారికి న్యాయం

**తూము వినయ్ కుమార్**

చేయాలని కోణంతో ప్రతి కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి తద్వారా ఆయా కులాల్లోని పేదలు లబ్ధి పొందేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బీసీలు చేస్తున్న ఉద్యమాల నేపథ్యంలో ఎంతోమంది త్యాగాలతో నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని గుర్తించి బీసీ కార్పొరేషన్ ఏర్పర్చినందుకు బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఆదే కాకుండా బీసీలకు భవిష్యత్తులో ఏ అన్యాయం జరగకుండా చూసుకుంటుందని వినయ్ కుమార్ గారు తెలియజేశారు, నిన్న 37 కార్పొరేషన్లు ఏర్పరచిన దాంట్లో కూడా బీసీలకు తగ్గిన న్యాయం జరిగిందని భావిస్తూ మరి ఇంకా రాబోయే కాలంలో కూడా మరిన్ని కార్పొరేషన్లలో బీసీలకు తగిన న్యాయం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ యాదవ్ కర్ణాటక ఓబీసీ వైస్ ప్రెసిడెంట్, ఢిల్లీ తెలుగు విద్యాసంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పేద విద్యార్థులకు రవాణా ఖర్చులు అందజేత



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃపదవ తరగతి పరీక్షలు వ్రాయనున్న పేద విద్యార్థులకు సేవ్ ఎర్త్ ఫౌండేషన్, శ్రీ వెంకటేశ్వర ఛాత్తద శ్రీ వైష్ణవ సేవా సమితి వారు సంయుక్తంగా రవాణా ఖర్చులు అందజేశారు. సరూర్నగర్ జిల్లా పరిషత్ పాఠశాల లో 22 మందికి, ఇంజాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 14 మందికి, హయత్నగర్ ప్రభుత్వ పాఠశాలలో 40 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 3 వందల రూపాయల చొప్పున మొత్తం 22 వేల 8 వందల రూపాయలు ప్రతి పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేసి విద్యార్థులను ఆశీర్వదంచినట్లు సేవ్ ఎర్త్ ఫౌండేషన్, శ్రీ వేంకటేశ్వర ఛాత్తద శ్రీ వైష్ణవ సేవా సమితి వారు తెలిపారు. వివిధ వాట్సాప్ సమూహాల్లో మా అభ్యర్థనను సహృదయంతో స్వీకరించి గొప్ప ఔదార్యంతో దాతలు వారి దాతృత్వాన్ని చాటుకునే సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మాకు త మ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించి మేం తలపెట్టిన పదవ తరగతి పరీక్షలు వ్రాయనున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించే బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడం వారి దాతృత్వానికి నిలువెత్తు నిదర్శనమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ వితరణ కార్యక్రమాన్ని దాతలు శ్రీగోవిందం వెంకటేశ్వర్లు, గౌరీశంకర్, సాధుల ప్రకాష్, టి. సురేందర్, శ్రీ వేంకటేశ్వర ఛాత్తద శ్రీ వైష్ణవ సేవా సమితి బాధ్యులు టి. నరసింహం, ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ఉపాధ్యాయ బృందం, హయత్నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర, ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్, పి. భాస్కర్, ఇంజాపూర్ ప్రధానోపాధ్యాయులు జయత్రాచారి బృందాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు శ్రీ వెంకటేశ్వర చాత్తద శ్రీ వైష్ణవ సేవా సమితి బాధ్యులు టి. నరసింహం తెలిపారు. కార్యక్రమానికి అండగా నిలిచిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై పార్టీలోకి చేరికలు : కొలన్ శ్రీనివాస్ రెడ్డి







నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికునిలా పని చేయాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్1 కు చెందిన 200 మంది బి.ఆర్.ఎస్ కార్యకర్తలు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి సేవ గుణం, పేద ప్రజలకు సాయం చేయాలనే ఆయనకున్న పట్టుదలని చూసి ఆయన అడుగుజాడల్లో తాము నడవాలి అనుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ కృా ఎష్ణారెడ్డి, లింగాల గంగాధర్, కొలన్ బాల రెడ్డి, కొలన్ వీరేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామచందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్‌రెడ్డికి సంరెడ్డి శుభాకాంక్షలు

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన మల్‌రెడ్డి రాంరెడ్డికి గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సినాయర్ నాయకులు అయిన మల్‌రెడ్డి రాంరెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని రహదారులు అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

# పెద్దమ్మ తల్లి దివ్యానుగ్రహం లోకమంతటా సుఖశాంతులను ప్రసాదించాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ఆ పెద్దమ్మ తల్లి దివ్యానుగ్రహంతో లోకమంతటా సుఖశాంతులను ప్రసాదించాలని, దుష్టజన శిక్షణకు, భక్తజన రక్షకై యుగయుగాలనుండి అవతరిస్తున్న ఆది పరాశక్తి అమ్మ దుర్గాదేవి అని, అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి దుందిగల్ లో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి వారి జాతర మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆ తల్లి చల్లని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తుర్ క్రిష్ణ, సీనియర్ నాయకులు చిన్నంగి వెంకటేష్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఎక్స్ ఎంపిటిసి బండారి మహేష్, ఈ.శ్రీనివాస్, ఈదులకంటి యాదయ్య, దొంతి మహేష్, ఉప్పరి క్రిష్ణ, కొరివి నర్సింగ్ రావు, తలారి రాజు, పిట్ల వెంకటేష్, పిట్లా లక్ష్మన్, పిట్ల సత్యనారాయణ, యువ నాయకులు పిట్ల నరేష్, మొర హరీష్, శివ ముదిరాజ్, నాగరాజు ముదిరాజ్, నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హాకీంపేట్‌లోని మజ్లీస్ పార్టీ కార్యాలయం వద్ద దావ్ ఈ-ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః టోలిచౌకి హాకీంపేట్‌లోని మజ్లీస్ పార్టీ కార్యాలయంవద్ద కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ సమక్షంలో ఆదివారం రంజాన్ ఉపవాసాలను పురస్కరించుకుని దావత్ ఈ– ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ విందులో పెద్ద సంఖ్యలో ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

శంకర్ పల్లి మేజర్ న్యూస్( మార్చ్ 17) స్వర్ణకారుల అభివృాఎద్ధికి తన వంతు కృాషి చేస్తానని శంకర్ పల్లి మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు వెంకట చారి అన్నారు. శంకర్ పల్లి లోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆది వారం మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడిగా వెంకట చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపి శాలువా లతో ఘనం గా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికై కృాఎషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా శ్రీకాంతాచారి, విశ్వవిజ్ఞాన చారి, ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మాచారి, జాయింట్ సెక్రటరీగా శ్రవణ్ కుమార్ కోశాధికారిగా జగన్మోహన్ చారి, గౌరవ అధ్యక్షులుగా అంజయ్య చారి,ఎంపికయ్యారు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**- రైళ్లలో సీనియర్ సిటిజన్ రాయితీని పునరుద్ధరించాలి - కరోనా సమయంలో నిలిపివేసిన బకాయిలు తిరిగి చెల్లించాలి - ఆరోగ్య భద్రత కోసం వెల్నెస్ సెంటర్లను పెంచాలి - రాఘవేందన్, ఆల్ ఇండియా పోస్టల్ మరియు ఆర్ఎంఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ**




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించి రిటైర్ అయిన ఉద్యోగస్తుల సంక్షేమానికి ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని ఏఐపి ఆర్ పిఏ సిహెచ్ అధ్యక్షులు రాఘవేంద్ర అన్నారు. ఆల్-ఇండియా పోస్టల్ మరియు ఉద్యోగుల ఆర్ ఎం ఎస్ ఆసో సియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్ వి రామారావు, కార్యదర్శి మొహమ్మద్ జలాలుద్దీన్ ఆధ్వర్యంలో చంపపేట్ డివిజన్ పరిధిలోని అల్లంపల్లి కాన్ఫరెన్స్ హాల్లో చేపట్టిన కార్యక్రమానికి కె. రాఘవేందన్ ఏ ఐ పి ఆర్ పి ఏ సి హెచ్ అధ్యక్షుడు ఎన్సిసి ఏ జనరల్ సెక్రెటరీ ముఖ్యఅతిథిగా,డి.కె. దేబ్నాథ్ ఏ ఐపి ఆర్ పి ఏ జనరల్ సెక్రెటరీ గౌరవ అతిథి గా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్య పోరాటంతోనే సమస్యలు పరిష్కరించుకోగలమని అన్నారు. కొన్ని ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న పెన్షనర్ల సమస్య పరిష్కారం కాలేదు అన్నారు. ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు 1. ఆపివేయబడిన రైలు ప్రయాణం కోసం సీనియర్ సిటిజన్లకు ట్రావెలింగ్ కన్సెషన్ రద్దు చేయబడింది దానిని తిరిగి పునరుద్ధరించాలి,2. కరోనా కాలంలో, కేంద్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదనే అభ్యర్థనపై 18 నెలల పాటు డి ఎ -డి ఆర్ బకాయిలు చెల్లించలేదు. ఇప్పుడు ఆర్థిక పరిస్థితి మెరుగుపడినట్లు దృాఎష్ట్యా డి ఎ -డి ఆర్ ఏరియాస్ ను డ్రా చేసుకునే విధంగా అన్ని కేంద్ర ప్రభుత్వా ఉద్యోగ పెన్షర్లకు వెసలపాడు కల్పించాలని, పెరిగిన ఉద్యోగులు మరియు పెన్షనర్లను దృాఎష్టిలో పెట్టుకొని జిహెచ్ఎస్ వెల్నెస్ కేంద్రాలు తెలంగాణలోని అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో ఏర్పాటు చేయాలి,4. ప్రభుత్వం ఎంపిక చేయబడిన చికిత్స. ఆసుపత్రులు కొన్నింటిలో లబ్ధిదారులకు సంతృాఎప్తికరంగా లేవు నిపుణులైన వైద్యుల స్థానంలో జూనియర్ డాక్టర్లను వినియోగిస్తున్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి మెరుగైన వైద్యం అందించాలని,5. కొత్త పెన్షన్ పథకం స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,6. 8వ చెల్లింపు కమిషన్ను కంటిన్యూ చేయాలి,7. జూన్ 30 మరియు డిసెంబర్ 31 తేదీలలో పదవీ విరమణ చేసిన పెన్షనర్లకు నేషనల్ ఇంక్రిమెంట్ ప్రయోజనం మంజూరు చేయడం, 2006 నుండి రిటైర్ అయిన ఉద్యోగస్తులకు చెల్లించలేదు,8. ఇటీవలి కాలంలో, అన్ని వెల్నెస్ కేంద్రాలలో రోగుల సంఖ్య పెరిగింది. లబ్ధిదారులు తెలంగాణ జిల్లాలు మరియు వివిధ రాష్ట్రాలు కూడా ఈ సౌకర్యాన్ని పొందుతున్నాయి. దీని కారణంగా, జంట నగరాల వెలుపలి ప్రాంతాలలో కార్డుల సంఖ్య పెరిగింది. బీహెచ్ఈఎల్ మరియు కూకట్పల్లిలో వెల్నెస్ కేంద్రాల హామీని నిలబెట్టుకొని మరిన్ని వెల్నె సెంటర్లను ఏర్పాటు చేసి చేపట్టి మెరుగైన వైద్యం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సైన్స్ ఫెయిర్ విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తుంది

**- సెయింట్ థెరిస్సా హై స్కూల్ ప్రిన్సిపల్ రోజ్ మీన్ మాథ్యూ - ఏఎస్ రావు నగర్ సెయింట్ థెరిసా పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్ పో - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థుల సైన్స్ ఫెయిర్ ప్రాజెక్ట్స్ - వ్యవసాయం ట్రాన్స్ పోర్ట్ దేవాలయాలపై విద్యార్థుల ప్రజెంటేషన్**





మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తుందని ఏఎస్ రావు నగర్ సెయింట్ థెరీసా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోజ్ మీన్ మాథ్యూ అన్నారు. శనివారం సెయింట్ థెరీసా హైస్కూల్ లో సైన్స్ ఎక్స్ పో పేరుతో సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను పాఠశాలలో స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు ప్రాజెక్టులను తయారుచేసి సైన్స్ ఎక్స్పోలో ప్రదర్శించారు. విద్యార్థులు తమ సొంత నైపుణ్యంతో ప్రస్తుత టెక్నాలజీని వాడుకొని తయారుచేసిన వివిధ రకాల ప్రాజెక్ట్ వర్కు అక్కడికి వచ్చిన వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**★ప్రత్యేక ఆకర్షణగా పలు ప్రాజెక్టు వర్కు...** సైన్స్ ఎక్స్పోలో ప్రదర్శించేందుకు విద్యార్థులు తయారుచేసిన పలు ప్రాజెక్టు వర్క్ చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తాము తయారుచేసిన ప్రాజెక్టు వర్క్ సంబంధించిన పూర్తి విషయాలను ప్రజెంటేషన్ చేయడం కూడా ఎంతో బాగుందని అక్కడికి వచ్చినవారు పేర్కొన్నారు.ప్రిన్సిపల్ అభినందనలు.ఎంతో కష్టపడి ప్రాజెక్టు వర్క్ తయారు చేసి సైన్స్ ఎక్స్పోలో ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ రోజు మీన్ మాథ్యూ లతోపాటు పాఠశాల ఉపాధ్యాయ బృాఎందం కూడా అభినందించారు.ప్రత్యేక ఆకర్షణగా వ్యవసాయ పద్ధతి ప్రాజెక్టు వర్క్..సెయింట్ థెరీసా హైస్కూల్లో ప్రదర్శించిన సైన్స్ ఎక్స్పోలో ఐదవ తరగతి సి సెక్షన్ కు చెందిన లౌక్య శ్రీ ,సంధ్యలు తయారుచేసిన వ్యవసాయ పద్ధతి ప్రాజెక్టు వర్క్ ఎంతగానో ఆకట్టుకుంది అని అక్కడికి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ప్రిన్సిపల్ రోజ్ మేరీ కూడా వారిని అభినందించారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ కరపత్రాలను విడదల చేసిన ఎస్సై శ్రీకాంత్



తకొండపల్లి, మేజర్న్యూస్ (మార్చి 17) : మండల పరిదిలోని చంద్రధన గ్రామంలో ఈ నెల 26వ తారీకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా విష్కరణకు సంబందించిన కరపత్రాన్ని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్య క్రమంలో కులాలకు, మతలకు, రాజకీ యాల కతీతంగా అందరిని భాగస్వామ్యం చేసే విధంగా కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ప్రతి ఒక్కరు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ , పూలే అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షులు సుధాకర్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, నాయకులు కనుక వెంకటయ్య, ఎమ్మార్పీస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిది పోతుగంటి కృష్ణ మాదిగ, నాయలుకు ధర్పుల రామచంద్రయ్య మాదిగ, పోతుగంటి కుమార్ మాదిగ, కిరణ్ పూలే, అశ్వ యాదయ్య, వెంకటేష్, శ్రీను, కార్యనిర్వాహకులు గణేష్, కుమార్, అనిల్, మల్లేష్, రమేష్, నాయలుకు కటిలా శేఖర్ యాదవ్, పోతుగంటి శేఖర్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, గణేష్, శ్రీరాములు, సత్యం, పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు ,పెన్నులను పంపిణీ చేసిన కార్పొరేటర్

**-నేతాజీ నగర్ లో ఘనంగా కార్పొరేటర్ జన్మదిన వేడుకలు**
**-గన్ ఫౌండ్రీ ,నేతాజీ నగర్ బస్తీలలో ప్యాడ్లు ,పెన్నుల పంపిణీ**
**- పంపిణీ చేసిన కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భిశ్వ**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గన్ ఫౌండ్రీ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ జన్మదిన వేడుకల్ని నేతాజీ నగర్ కాలనీ వాసులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ జన్మదిన వేడుకల్లో కార్పొరేటర్ గన్ ఫౌండ్రీ ,నేతాజీ నగర్ బస్తీల్లో విద్యార్థులకు పరీక్షల రైటింగ్ ప్యాడలను, పెన్నులను అంద చేశారు. విద్యార్థులు చివరి వార్షిక పరీక్షలను బాగా రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఎం వినోద్ కుమార్ కార్పొరేటర్ ను శాలువతో సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు అందజేసిన రైటింగ్ ప్యాడ్ మరియు పెనులను రామ్కోటి వినాయకుని గుడిలో పూచేసి అందించడం జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు ఓం ప్రకాష్, కాలనీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి జై బాబు, సుదర్శన్ , రేణుక ,సుధాకర్, సునీల్, వెంకట్, హరి, రాజేశ్వరి, రేఖ, సోన , కాలనీవాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల్లో... -అవినీతి,హింస నిర్మూలనకు పాత్రికేయులు కృషి చేయాలి

**-పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ ఆనంద బోస్**
**-కోల్ కతాలో ప్రారంభమైన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు**




హైదరాబాద్, మేజర్ న్యూస్: లోక్ సభ ఎన్నికల్లో జర్నలిస్టులు బాధ్యతగా వ్యవహరించి, అవినీతి, హింసలను అరికట్టేందుకు కృాఎషి చేయాలని పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ సీవీ ఆనంద బోస్ పిలుపునిచ్చారు. మీడియా వల్లనే దేశంలో ప్రజాస్వామ్యం నిలబడిందని, రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు, అవినీతి నిర్మూలనకు పాత్రికేయులు మరింత కృాఎషి చేయాలని కోరారు. ఆదివారం కోల్ కతా లోని ఇండీ స్మార్ట్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో రెండు రోజుల ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స (ఐఎఫ్ డబ్ల్యూజే) వర్కింగ్ కమిటీ సమావేశాలు, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశాలను గవర్నర్ ఆనంద బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా పీవుల్స్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాగా ప్రజల పక్షాన నిలబడిందని అభివర్ణించారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ జనరల్ బలరాం సింగ్ దహియా, ఇందుకాంత్ దీక్షిత్, ఎన్ యుజే శర్మ సాహు,ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం(తెలంగాణ), వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, తెలంగాణ ప్రతినిధులు కుడితాడు బాపురావు, బండి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రతినిధులు గవర్నర్ ఆనంద బోస్ ను సన్మానించారు.

# చేవెళ్లకు మోడీ గ్యారెంటీ... మోడీకి చేవెళ్ల గ్యారంటీ

## చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం చేవెళ్ల అసెంబ్లీ విస్తృఎతస్థాయి కార్యకర్తల సమావేశం చేవెళ్ల పట్టణంలోని గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చేవెళ్ల పార్లమెంటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి పోటీయే లేదు అని అన్నారు. ఎన్నికల క్షేత్రంలో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకం. భారతీయ జనతా పార్టీ లో బూత్ సభ్యులకు ఉన్న ప్రాధాన్యత వేరే ఇతర నాయకులకు లేదని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీకి లాభమే. ప్రతిపక్ష పార్టీలకు అభ్యర్థులు దొరకక ఇతర పార్టీల నుండి చేర్చుకుంటున్నారు.సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి దోచుకున్న సొమ్మును దాచుకోవడానికి అధికార పార్టీ వైపు చూస్తున్నాడు. కచ్చితంగా చేవెళ్ల పార్లమెంటు నుండి 2 లక్షల ఓట్ల మెజారిటీతో భారతీయ జనతా పార్టీని గెలిపించాలి. నేను ఎంపీగా ఉన్నప్పుడే బీజాపూర్ హైదరాబాద్ హైవే తెచ్చిన. రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ వల్ల రోడ్డు పనులు ఆగిపోయినాయి. కచ్చితంగా మళ్ళీ గెలుస్తున్న ,ఆ తర్వాత రోడ్డును పూర్తి చేస్తా అని అన్నారు . ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాపరెడ్డి, జాయింట్ కన్వీనర్ సింగపురం రమేష్, అసెంబ్లీ ప్రభారి రాజ వర్ధన్ రెడ్డి, పూర్వ అధ్యక్షులు అంజన్ కుమార్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, రమణా రెడ్డి, సర్పంచ్ మాణిక్ రెడ్డి, పులిమామిడి రామకృాఎష్ణారెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు జ్ఞానేశ్వర్, వికారాబాద్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు గాలయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శర్వలింగం, జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, జిల్లా కార్యదర్శి వెంకట రెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షులు పాండురంగ రెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్, మొయినాబాద్ మండల అధ్యక్షుడ మధుసూదన్ రెడ్డి, శంకర్పల్లి మండల అధ్యక్షుడు రాములు గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సురేష్ యాదవ్, నవాబ్ పేట మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి,వైభవ్ రెడ్డి, నాయకులు పత్తి సత్యనారాయణ, మధుకర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్, గణేష్, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి అశోక్ మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సాయిబాబా ఆలయ అధ్యక్షునిగా ఎన్నికైన బొడ్డు మహేష్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఆదివారం బన్సిలాల్ పేట డివిజన్ పరిధిలోని ముదిరాజ్ భవన్ మీటింగ్ హాల్ లో కోర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గత పాలన కమిటీ సభ్యులతో పాటు అడక్ కమిటీ సభ్యుల సమక్షంలో ఆలయ నూతన కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవ తీర్మానంతో బొడ్డు మహేష్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక పై ఈ సమావేశంలో పాల్గొన్న అందరు సలహాలు సూచనలు అభిప్రాయాల మేరకు సుదీర్ఘ చర్చ అనంతరం అందరు అభిప్రాయాల మేరకు కోర్ కమిటీ సభ్యులు నిర్ణయించిన సూచనలు నిబంధన మేరకు ఈ ఏకగ్రీవ అధ్యక్ష పదవి ఎన్నిక జరిగింది. కోర్ కమిటీ సభ్యులు ప్రతి ప్రతిపాదికను నివేదికను మినిట్స్ ద్వారా పింటూ పిన్ రాసి అందరి సంతకాలతో ఈ తీర్మానంతో ఆలయ కమిటీ అధ్యక్ష పదవి ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్టు ఈ. చంద్రశేఖర్, పి. మహేందర్, శ్రీ నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు సీనియర్ నాయకుడు కొంగరి సతీష్, న్యాయవాది మల్లికార్జున్, లంక. వెంకటేష్ (బాబన్న), ఆలయ మాజీ అధ్యక్షుడు ఎస్. రాజ్ కుమార్, అడ కమిటీ సభ్యులు ఎస్. రాజేందర్, జి.బి. సాయికృాఎష్ణ, జీ. క్రాంతి తో పాటు ఆలయ మాజీ కమిటీ సభ్యులు ఆర్. సతీష్, ఎస్. కరుణాకర్ (పాండు), ఎం. లక్ష్మీనారాయణ, ఎన్. రమేష్ బాబు, ఆర్. ద్రాక్షాయని, బి. మహేష్ గౌడ్, సి.హెచ్. యాదగిరి, ఎస్.వై. గిరి, టి.యాదగిరి, టి పీ.వీ.తిరుపతి, కుమ్మరి శంకర్, బొడ్డు. శ్రీనివాస్, ఎల్. సురేష్, గజ్జల. శ్రీనివాస్, ముక్కా శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, కే. గణేష్, ఏ. రమేష్, జి.మోహన్, భగత్ సింగ్, జయంత్ కుమార్, ఎం. కృాఎష్ణ లూయిస్ ఆంథోనీ తో పాటు మరి కొంతమంది పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో కేంద్రంలోనూ

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

## కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పేదల సంక్షేమానికి నిరంతరం కృాఎషి చేస్తుందని, ఆరు గ్యారంటీల పథకాలపై నమ్మకం ఏర్పడి ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని, రాబోయే రోజుల్లో కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కొలన్ హన్మంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృాఎద్ధి కార్యక్రమాలని చూసి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకి ఆకర్షితులై బాచుపల్లి కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృాఎష్ణ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, ఎన్ఎంసి 18వ డివిజన్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ రాజేందర్, ధనరాజ్, వెంకటరెడ్డి, జిత్తు, సందీప్, ఫిరోజ్ తదితరులు ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అద్వర్యంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేషన్, హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన వారికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ తరువున శుభాకాంక్షలు తెలియజేసారు. మే 13న జరగబోయే పార్లమెంటరీ ఎలక్షన్స్ లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారితో గెలిపించే దిశలో ప్రతి ఒక్కరు తమ సాయశక్తులతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు



అల్లాపూర్, మేజర్ న్యూస్ : పవిత్ర మాసం రంజాన్ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం, భరత్ నగర్లో ఉన్న మసీద్ ఈ ఫాతిమి మసీదులో గత ఆరు రోజులుగా ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రతిరోజు ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ప్రతి రోజు ఇఫ్తార్, సహిరి ఏర్పాట్లు చేస్తున్నారు. నిత్యం1000 మంది ముస్లిం సోదరులు ప్రార్ధనలో పాల్గొంటూ ఉన్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా కాంగ్రెస్ నాయకుడు బండి రమేష్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖలీల్, షేక్ మొహమ్మద్ మక్బూల్, షరీఫ్ మహమ్మద్, షరీఫ్, అల్తామస్, నాగిరెడ్డి, మందిర్ చైర్మన్ అశోక్, మం దిర్ నెంబర్తో పాటు మజీద్ వాలంటర్గా యువకులు పాల్గొంటున్నారు.

# జిల్లా కలెక్టరేట్‌లో డిప్యూటీ తహసిల్దార్లతో సమీక్షా సమావేశంలో లా ఆఫీసర్ వీరభద్రాచారి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని 16 మండలాల్లో పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులపైన జిల్లా కలెక్టరేట్‌లోని లీగల్ సెల్ విభాగంలో లా ఆఫీసర్ వీరభద్రాచారి ఆధ్వర్యంలో అన్ని మండలాల డిప్యూటీ తహసిల్దార్లతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోర్టు కేసులపై సంబంధిత మండలాల డిప్యూటీ తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్దను తీసుకుని, కోర్టు కేసుల్లో విజయం సాధించడంలో వ్యవహరించవల్సిన తీరు తెన్నులు చేపట్టవల్సిన బాధ్యతల గురించి ప్రత్యేకంగా లా ఆఫీసర్ వారికి తగిన హితోపదేశం చేశారు. కోర్టులో పెండింగ్‌లోనున్న ప్రభుత్వ స్థలాలపైకూడ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,కోర్టు కేసులు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చేవిధంగా తమవంతు పూర్తి దృష్టిని కేంద్రీకరించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072